కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

మోత్కూరు : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని మోత్కూరు మండల స్పెషల్ ఆఫీసర్ బి.యాదయ్య అన్నారు. మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఏపీఓ కరుణాకర్, ఏఈఓ అశోక్‌కుమార్, వీబీకే అధ్యక్షురాలు బండి మానస, సంధ్య, రైతులు మెతుకు సాయిలు, నరేందర్‌రెడ్డి, తీగల రాజు, రవి, బండ అరుణమ్మ, దొండ రాజు, రఘుపతిరెడ్డి, దామెర స్వామి పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో..

మండలంలోని పాలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఏఈఓ జినుక సైదులు ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు వల్లపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని జిల్లా సహకార సంఘాల ఆడిట్ అధికారి పాల్వాయి ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం జూలూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో జూలూరు, అలీనగర్, కప్రాయిపల్లి, పెద్ద రావులపల్లి, మామిళ్లగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ రెబ్బస్ నర్సింహ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ జాల కుమారీ అన్నారు. మండలంలోని అనంతారం, సుద్దాల, బ్రాహ్మణపల్లి, రామారం, మాసాన్‌పల్లి, మరిపడిగ, గుండాల, తుర్కలశాపురం, పెద్దపడిశాల, వస్తాకొండూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈఓ నాగయ్య, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, ఏఈఓ క్రాంతి, సిబ్బంది హన్మంతు, సోమన్న, మంగ పాల్గొన్నారు.



మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న యాదయ్య

చౌటుప్పల్ : రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ హరికృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని పీపల్‌పహాడ్, దేవలమ్మ నాగారం, కొయ్యలగూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ ఎరుకల రమేష్, ఏఈవోలు వెంకటేష్, శ్రావ్య, నవీన్, రైతులు బుచ్చయ్య, అంజిరెడ్డి, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, రంగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

ఆత్మకూరు(ఎం): ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని తహసీల్దార్ ఆడెపు అండాలు అన్నారు. పీఏసీఎస్ ఆత్మకూరు(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని కూరెళ్ల, లింగరాజుపల్లి, తిమ్మాపురం, రాయిపల్లి, సింగారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, సీఈఓ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ హరికృష్ణ

కొనుగోలు కేంద్రం ప్రారంభం

భువనగిరి రూరల్ : మండలంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చందుపట్ల పరిధిలోని చందుపట్ల, బండసోమారం, ఎర్రంబెల్లి, గౌస్ నగర్, రాంచంద్రాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, పి.శ్రీనివాస్, సంఘ సీఈఓ దంతూరి నరసింహ గౌడ్, నల్లమాసు రాములు, గజరాజు సత్తయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: రైతులు ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఓ నాగిరెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని వెంకటాపూరంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, ఏఓ దుర్గేశ్వరీ, ఏఈఓ ఉమారాణి, ఏపీఎం యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

వలిగొండ : కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామ కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు సంక్షేమం కోసం 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా పథకాలు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం మండలంలోని వెంకటాపురం, ముద్దాపురం, నెమిల కాల్వకు కు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌ల చేరారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, వంగాలి వెంకన్న, తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, సూర్యకాంతి వెంకట్ రెడ్డి, పలుసం రమేష్ , వంగాల బిక్షపతి,కొమురెల్లి సంజీవ రెడ్డి, ఎమ్మె లింగ స్వామి, మామిళ్ల రత్నయ్య, సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం లక్ష్మాపురం, సిర్నెముల గ్రామాలకు చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కేసీఆర్ అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం వెనుక మాణవీయ కోణం ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో సత్తయ్య, గంగయ్య, శివ, మత్స్యగిరి, ఉదయ్, నవీన్, యాదయ్య, శంకరయ్య, వెంకటయ్య, స్వామి, మల్లయ్య, నవీన్, రాములు, భిక్షం , కిష్టయ్య, మహేష్, మధు, లక్ష్మయ్య ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, సర్పంచ్ ఉప్పు ప్రకాష్, బత్తుల శంకరయ్య, బద్దుల రమేష్, బొల్లం సతీష్, బత్తుల వెంకటేశం, బత్తిని మహేష్, పులిపలుపుల వీరస్వామి, జోగుల సత్యనారాయణ, మారోజు అనంతచారి, నీల నర్సింహ, బద్దం నాగరాజు మత్స్యగిరి, కొమ్ము నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

క్లుప్తంగా

మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

యాదగిరిగుట్ట : మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీలకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు తెలపాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా తుర్కపల్లి మండలం మాధాపూర్‌కు చెందిన సుంకరి శెట్టయ్య, ప్రధాన కార్యదర్శిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన గంగసాని నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా భువనగిరి పట్టణానికి చెందిన తాడెం రమేష్, సహాయ కార్యదర్శిగా బీబీనగర్ కు చెందిన పలుగుల శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలుగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొండూర్ వినోద్ కుమార్, మణికొండ రమేష్, ప్రతినిధులు ఏనుగుల మాణిక్ ప్రభు, సప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేష్ యాదవ్



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన ఏడుమేకల మహేష్ యాదవ్‌ను యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షుడు అవైస్ చిస్తీ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జ్ జ్యోతిశ్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ వెలిమినేటి సురేష్, వైస్ ప్రెసిడెంట్ కొల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.


భక్తిశ్రద్ధలతో హోమం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ సుదర్శన నారసింహ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంగవెల్లి చైతన్య వేద మంత్రోచ్ఛరణలతో విశ్వక్సేన ఆరాధన, సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెజుగం సంతోష్, పులిగిల్ల నర్సింహులు, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డిలు దంపతులతో హోమం నిర్వహించారు. దాత పులిగిల్ల నర్సింహులు సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బల్ల బద్రినారాయణ, దామోదర్, బిర్రు సుదర్శన్, మంచాల బద్రయ్య, నంగునూరి ప్రభాకర్, కృష్ణమూర్తి, బెజుగం నాగభూషణం, ఊట్కూరి శ్రీనివాస్‌గౌడ్, బెజుగం శ్రీనివాస్, శేఖర్, బుడుమ సత్యనారాయణ, పుల్లూరి శ్రీను, పులిగిల్ల శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు విద్యార్థుల ఎంపిక



జూడో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మోత్కూరు : ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి 67వ పాఠశాల జూడో సెలక్షన్స్‌ను జిల్లాలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఆవరణలో సోమవారం నిర్వహించారు. మోత్కూరుకు చెందిన పలువురు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులను స్కూల్ గేమ్స్ సెక్రెటరీ డాక్టర్ కె.స్టాలిన్ బాబు, జిల్లా జూడో సెక్రెటరీ పి.బాలరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదతరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండంలోని కొల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులు ఉమ్మడి నల్గొండలో జరిగిన 2023 జూడో సెలక్షన్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, వ్యాయమ టీచర్ బి.లావణ్య, ఉపాధ్యాయులు రాములు, సంధ్య, విజయ్‌కుమార్, కొరుటూరి సత్యనారాయణ, అరుణ అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే కష్టాలు తీరేది

- కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : ప్రజాశ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని, కాంగ్రెస్ అధికారంలోకి పేద లకష్టాలు తీరుతాయని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని కందిగడ్డతండా, గుండ్లగూడెం , శివలాల్ తండా, పటేల్‌గూడెం, శ్రీనివాస్‌పురం, రాఘువారపురం, రాజానగరం, బైరాంనగర్, కొలనుపాక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు సార్లు నమ్మి ఎమ్మెల్యేగా ప్రజలు అవకాశం ఇస్తే తన ఆస్తులు వందరెట్లు పెంచుకున్నారే తప్పా.. ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌గా ఉండి సీఎంని దానం అడుకున్నట్లుగా సీఎం కేసీఆర్‌ని అడిగిందని విమర్శించారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి వీఆర్ఎస్ ఇవ్వక తప్పదని బీఆర్ఎస్ నాయకులను ఇంటికి తోలే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మండల పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎజాజ్, కట్టెగొమ్ముల విద్యాసాగర్‌రెడ్డి, ఎంపిటీసీ ప్రశాంత్, ఉప్పలయ్య, కర్రె అజయ్, దశరథ, లోకేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

కాంగ్రెస్‌లో చేరిక

మోటకొండూర్: మండలానికి చెందిన పలువురు నాయకులు సోమవారం కాంగ్రెస్ మండల మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో సికింద్రనగర్, మేడికుంటపల్లి, ఆరెగూడెం, మోటకొండూర్ లకు చెందిన పనల యేసురత్నం, శౌరీ, కొత్తపేట విఠల్, చంద్రయ్య, స్వామి, మహేష్, అంజయ్య, సిద్దినర్సిరెడ్డి, ఎగ్గిడి వెంకటేష్, సీస మల్లేష్, బీరకాయల రాములు, మారబోయిన శ్రీను, పేరబోయిన సురేష్, బాలకృష్ణ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో పంజాల వివేక్, పబ్బతి సంజయ్, ప్రవీన్, వంశీ, ప్రమోద్ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం తుర్కపల్లి మండలానికి చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డొంకన రాజు, రాజాపేట మండలం దూదివెంకటపురం గ్రామానికి చెందిన నీల మధుసూదన్, యమ్మ పురుషోత్తం, టి.సత్తిరెడ్డి, గుండాల మండలం మరిపడెగకు చెందిన తాటి వెంకన్న, గూడెపు యాకన్న, ఇంద్రాల శ్రీనులతో పాటు పలువురు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆలేరు ఘననీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతను మూడవ సారి గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో తుర్కపల్లి మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రవీందర్ నాయక్, ఏ సి ఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, రాజాపేట జెడ్పీటీసీ చామకూర గోపాల్, దూదివెంకటపురం సర్పంచ్ వస్పరి విష్ణు, దుంపల శ్రీనివాస్, కనకరాజు, గ్రామశాఖ అధ్యక్షులు వస్పరి రవి, అనంతుల చంద్రశేఖర్, దుడుక ఉప్పలయ్య, గోల్కొండ భిక్షపతి, చొప్పరి సోమయ్య, కొప్పుల హరిదీప్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన రేవడాల కిష్టయ్య సోమవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నర్సింహరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

యాదగిరిగుట్ట : ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవుడి దర్శనం దొరుకుంది కానీ సీఎం కేసీఆర్ దర్శనం మాత్రం దొరకడం లేదన్నారు. ప్రగతి భవన్‌కు వెళ్లాలంటే అపాయిమెంట్ ఉండదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ, రాచరిక పాలన సాగుతుందని విమర్శించారు. కుటుంబ, రాచరిక పాలన పోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. భువనగిరి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించేలా దీవించాలని యాదాద్రీశుడిని వేడుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు శ్రీస్వామిని దర్శించుకున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి ఆచార్యులు వేద ఆశీర్వచనం చేశారు.

కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భువనగిరిటౌన్ : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కుంభం కీర్తిరెడ్డి సోమవారం భువనగిరి పట్టణంలో వివిధ వార్డులలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కె. సోమయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కూరవెంకటేశం, కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేశం, నజీమాసలావుద్దీన్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవైజ్ చిస్తీ, నాయకులు మజహార్, గుర్రం శ్రీను, బెండ శ్రీకాంత్, పిట్టల బాలరాజు, తాడూరి నర్సింహ, డాకూరి ప్రకాశ్, సిరాజ్, కుమార్ ఉన్నారు.



స్వామి వారిని దర్శించుకున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

వలిగొండ : కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కుంభం కిరణ్ జ్యోతి సోమవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కుంభం శ్రీ రాం రెడ్డి, పాశం సతి రెడ్డి,బోళ్ల లలితా శ్రీనివాస్,కుందారపు యశోదా కొమురయ్య,బంతిని సైదులు,బంతిని నాగేష్, వెంకటేష్, సామెష్,రమేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కేకే వీధి, ప్రగతినగర్‌లో సోమవారం కుంభం అనిల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, బ్లాక్‌కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కుడికాల సృజన, సీత సుధాకర్, జింకల జయసూర్య, వెంకటేష్, కార్యదర్శి కుక్క కుమార్, కుక్క అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

గుండాల : మండల కేంద్రంలోని పాచిల్ల, నూనెగూడెం, గుండాల గ్రామాల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్యను గెలిపించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ప్రశాంత్, నాయకులు పి.వెంకన్న, ఎ.సత్తయ్య, ప్రకాష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.షర్ఫోద్దీన్, సిరాజ్, సూదగాని రామచంద్రయ్య, నల్ల నర్సయ్య, అన్నెపర్తి నర్సయ్య, రాములు, చిటుకలయ్య, కనకారెడ్డి, పరశురాములు, సదయ్య, సాయిప్రసాద్, అన్నెపర్తి యాదగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



భూదాన్‌పోచంపల్లి : పార్టీలో చేరినవారితో కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పలువురు యూత్ నాయకులు, మాదారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మండడి వెంకటరెడ్డి తన అనుచరులతో కలిసి సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నిఖిల్‌రెడ్డి, వాసుదేవ్‌రెడ్డి, కృష్ణగౌడ్, కొండల్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పక్కీరు మల్లారెడ్డితో పాటు పీఏసీఎస్ డైరెక్టర్ గట్టు రాంరెడ్డి, దయాకర్‌రెడ్డి, కందాడి యాదిరెడ్డి, నర్సిరెడ్డి, పక్కీరు మధుసూదన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కందగట్ల నర్సింహారెడ్డి, ఏలూరు బాల్‌రెడ్డి, మన్నె వెంకట్‌రెడ్డి, మన్నె జంగారెడ్డి, జగత్‌పల్లి రైతు సమన్వయసమితి కన్వీనర్ మల్లారెడ్డి సోమవారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కర్ణాటక ఎమ్మెల్యే శ్రీనివాస్, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పంజాల రామాంజనేయులుగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, పడమటి భూపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, గునిగంటి రమేష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోమారు మహిపాల్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ మేడబోయిన సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఏనుగు పెద్ద లింగారెడ్డి, మండలంలోని రామచంద్రాపురం గ్రామ ఉపసర్పంచ్ మైలారం మౌనిక బాలకృష్ణ, వార్డు సభ్యులు భువనగిరి నవీన స్వామిలు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద, వెంకటేష్, సురుపంగ చందు, పక్కిర్ కొండల్ రెడ్డి, ఏనుగు ధర్మారెడ్డి, రంగ మల్లేష్, నాగపురి దేవేందర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని అరూర్, జంగారెడ్డిపల్లె, మల్లెపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిట్టెడి శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కొండల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నర్సింహ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అల్పాహార కార్యక్రమం ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని ముల్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని సోమవారం మండల విద్యాధికారి కృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మాలతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోమవారం అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోదుమ రవ్వను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎం.డి.అబ్బాస్, పంచాయతీ కార్యదర్శి రమేష్, సీఆర్‌పీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం అల్పాహార కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు హనీష్ అహ్మద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దామోదర్, మహేశ్వర్, శ్రీనివాస్, స్వప్న, సమీనా తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లి : అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ కృష్ణ


ప్రజలు బీజేపీని ఆదరించాలి : గూడూరు

బీబీనగర్: వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేలా భువనగిరిలో ఐటీ పరిశ్రమను ఏర్పాటు చేయిస్తానన్నారు. బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. బీజేపీ గుర్తు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జంగారెడ్డి, నర్సింరెడ్డి, గోపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహ, సోమ్‌లాల్, కీరునాయక్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వడ్లు తూర్పారా పడుతూ ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణ రెడ్డి

పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి



మాట్లాడుతున్న జడల యశీల్

భువనగిరి రూరల్ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకుడు జడల యశీల్ గౌడ్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ మండల యువజన నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతంతా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని, మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకర్ల మురళి, ముల్లె నాగేంద్ర బాబు, సిలివేరు మధు, ప్రవీణ్ కుమార్, మహేష్, వినయ్, సురేష్, గణేష్, శివ పాల్గొన్నారు.

బత్తిని భిక్షపతికి నివాళి

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బత్తిని భిక్షపతి వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బత్తిని గంగాధర్ గౌడ్, పాండరి, సర్పంచ్ ఉపేంద్రరవికుమార్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రా జబోస్, మధుసూదన్, అయిలయ్య, రాములు, వెంకటయ్య, వేణుగోపాల్‌రెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

గుండాల : నవంబర్ 3, 6, 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించబోయే స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వేకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ఇన్‌వెస్టిగేటర్లుగా ఎంపికై న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. . ఈ సందర్భంగా సీఎస్ కో ఆర్డినేటర్ ఐతరాజు గిరివర్ధన్ విద్యార్థులకు సర్వేపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అండెం శ్రీనివాస్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, సీఆర్‌పీ లింగయ్య, మోహన్, విద్యాసాగర్, శ్రీకాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



స్టాక్‌ను పరిశీలిస్తున్న ఏఓ సుబ్బూరి సుజాత

మోటకొండూర్: రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ సుబ్బూరి సుజాత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లోని స్టాక్‌ను పరిశీలించారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మధు, ప్రశాంత్, గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.

బీర్ల అయిలయ్యను గెలిపించాలని ప్రచారం

ఆలేరురూరల్ : బీర్ల అయిలయ్యను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి బీర్ల అనీత సోమవారం ఆలేరు మున్సిపాలిటీలోని పలు వార్డులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు నీల పద్మ, పట్టణ, మండల అధ్యక్షురాలు పాము అనిత. దీపిక, కౌన్సిలర్ సమంతక, పార్టీ మహిళలు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు(ఎం): మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ నివేధికలు చదివి వినిపించారు. సర్పంచ్ దయ్యాల రాజు హరిత హారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించడం లేదన్నారు. తుక్కాపురంలోనే సుమారు వెయ్యి మొక్కల వరకు ఎండిపోయినట్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మొక్కల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ సందర్భంగా ఎటువంటి తీర్మాణాలు చేయకుండానే సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, అధికారులు శిల్ప, రమేష్, జ్యోతి, నాగసాయి, వెంకన్న వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ నిరంజన్

పొగాకు ఆరోగ్యానికి హానికరం

మోటకొండూర్: పొగాకు ఆరోగ్యానికి హానికరమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు విజయ్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం పొగాకు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘురాంరెడ్డి, ప్రవీణ్‌కుమార్, నర్సయ్య, కృష్ణారెడ్డి, సునంద, ప్రభాకర్‌రెడ్డి, వినోద్‌కుమార్, సత్యనారాయణ ఉన్నారు.